నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
ఆదివారం | నవంబర్ 17, 2024 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ చెక్కులందజేత



నవతెలంగాణ-జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు గౌరీ శంకర్ కాలనీలో నివాసముండే కమలమ్మకు సీఎం సహాయ నిధి కింద రూ. 60 వేల రూపాయలు, శారద కు 38 వేల రూపాయలు చెక్కులు మంజూరు అయ్యాయి. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు మూడో వార్డు కాంగ్రెస్ నాయకులు బొక్క రాఘవేందర్, ధ్యాప అశోక్ రెడ్డి ,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మీనాజ్,కలిసి వారి ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను అందజేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో మల్లేపల్లి గ్రామనికి చెందిన వడ్డె వెంకమ్మ(60) అనారోగ్యంతో మరణించారు. మృతికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. వెంకమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.ఐదువేల ఆర్థిక సహాయన్ని యువ సేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ నారాయణ రెడ్డి,లక్ష్మణ్, డీలార్ చెన్నా రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ అల్వాల శ్రీశైలం, అల్వాలా మల్లయ్య, అవరాములు,దండు రంగయ్య, అల్లె శ్రీశైలం, రసమల్ల రాములు, యడ్ల బాల స్వామి, పిప్పళ్ల శ్రీశైలం గౌడ్, మోటే తిరుపతయ్య, వార్డ్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కోసం నివేదిక ఇవ్వండి

- కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లాలో ప్రభుత్వ పనులకు ఇంటి నిర్మాణం అవసరాలకు ఇసుక రీచ్ లను గుర్తించి జిల్లా స్థాయి ఇసుక కమిటీ కి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్,రెవెన్యూ,భూగర్భ జల వనరుల శాఖ, మైన్స్ శాఖ అధికారులతో సమీక్షించారు.ప్రభుత్వ అవసరాలకు,మన ఇసుక వాహనం ఆన్ లైన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇసుక లభ్యత కు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇసుక అక్రమ మైనింగ్, రవాణా కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్,జడ్చర్ల పట్టణం లో ప్రజలు ఇండ్లు నిర్మాణం కు ఇసుక లభ్యత లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.వర్షాలు ఆగిపోవడం తో నిర్మాణాలు జరుగుతున్నాయని,మే వరకు నిర్మాణాలు జరుగ నున్నందున అధికారులు ప్రణాళిక ప్రకారం ఇసుక రీచ్ లను గుర్తించిసంబంధిత అధికారులు సామాన్య ప్రజలకు ఇసుక లభ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని అన్నారు.పట్టదార్ లు దరఖాస్తు చేసుకున్న వాటికి ఇసుక రీచ్ కు అనుమతులు త్వరగా మంజూరు చేయాలని అన్నారు..ప్రభుత్వ ఆదాయం కు గండి పడకుండా అక్రమ ఇసుక మైనింగ్ రవాణా పై కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో గనుల శాఖా సహాయ సంచాలకులు సంజయ్,భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి, టి.జి.ఎం.డి.సి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ రంగా రెడ్డి, తదితరులు ఉన్నారు.

విజయ్ కుమార్ కుటుంబానికి పరామర్శా



నవతెలంగాణ-రాజాపూర్

రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలపూర్ గ్రామపంచాయతీ నర్సంపల్లి తాండా విజయ్ కుమార్ అనారోగ్య కారణం చనిపోయారు. కుటుంబానికి ఆర్థికంగా ఆదుకుంటామని అభిమన్యు రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్.నర్సంపల్లి తండా పార్టీ ప్రెసిడెంట్ రాజా రామ్ నాయక్, వివిధ గ్రామాల మాజీ ఉప సర్పంచులు యువ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు సన్మానం

నవతెలంగాణ - జడ్చర్ల

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు సన్మానం జడ్చర్ల పట్టణంలోని శ్రీ రంగనాయక స్వామి గుట్ట పరిరక్షణ సమితి అధ్యక్షులు కాల్వ రామ్ రెడ్డి పట్టణంలోని జర్నలిస్టుల సేవలను గుర్తిస్తూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధి ఉంటూ సేవలను అందిస్తున్నారు. ప్రభుత్వాలు నిలబడాలన్న కూలిపోవాలన్న జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. జర్నలిస్టుల సేవలను గుర్తిస్తూ జర్నలిస్టుల అందరిని పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్లో సమావేశం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని సన్మానించారు. జర్నలిస్టుల సేవలను గుర్తించినందుకు గాను జర్నలిస్టులు అందరూ కాల్వ రామ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



అభివృద్ధికి ఆదివాసి గిరిజనులు దూరం

- దరిచేరని పీఎంజన్‌మన్
- దేశంలో 700 లకు పైగా గిరిజన తెగలు
- ఐదేళ్లలో రూ.79156 కోట్లు ఖర్చు చేయాలి
- ఏడాది పూర్తి అయిన కేంద్రం విడుదల చేయని నిధులు

నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం 2024 జనవరి 15న పీఎం జన్‌మన్ పథకాన్ని ఆదివాసి గిరిజనుల బలోపేతానికి తీసుకొచ్చారు. ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పేరుతో పిలిచే ఈ పథకం వల్ల ఆదివాసి గిరిజనులు అభివృద్ధి అవుతారని ఎన్నికలకు ముందు చెప్పారు.24 వేల కోట్లను వీరికి మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తారని చెప్పారు.అందరికీ పక్కా ఇల్లు, ప్రతి ఇంటికి కులాయి ద్వారా నీళ్లు ,ప్రతి గిరిజన తండాకు రోడ్డు ప్రతి గృహానికి విద్యుత్ సౌకర్యం, అందరికీ విద్య నాణ్యమైన విద్య వైద్యం కౌశల్ వికాస్ అందరికీ ఆరోగ్యం అందరికీ పోషణ జీవనోపాధి పెరుగుదల మెరుగైన టెలిఫోన్ సౌకర్యాల ఏర్పాటు దగ్గర సౌకర్యాలను ఈ నిధుల ద్వారా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాదు మల్టీపర్పస్ సెంటర్లను ఒక్కోదానికి రూ.60 లక్షలు ఖర్చు చేసి పల్లె రూట్ ఎర్ర పెంట దగ్గర రెండు భవనాలను నిర్మించారు.ఎడీవీకి వికాస కేంద్రాలు ఆరు మంజూరు చేశారు. ఇప్పటికవి నిర్మాణానికి నోచుకోలేదు. ఇవి నిర్మాణం అయితే ఆదిమ గిరిజన తెగలు పండించిన పంట గోదాములో నిల్వ చేసుకునే అవకాశం ఉంది. ఇల్లు లేని నిరుపేద ఆదిమ గిరిజనులకు 820 ఇండ్లు మంజూరు చేశారు. ఇప్పటికీ ఒక్కటి కూడా మొదలుపెట్టలేదు. డి ఏ జుగా భక్తి అభ్యంత గ్రామ ఉత్కర్ష్ అభియాన్ ఏర్పాటు చేస్తారు. ఈ పథకము ద్వారా గిరిజనుల మరోపేతం కోసం సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉంది. దేశవ్యాప్తంగా 700 లకు పైగా గిరిజన ఆదివాసి తెగలు ఉన్నాయి. 24 రాష్ట్రాలు నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలలో తెగలు ఉన్నాయి. రూ.5.38 కోట్ల మంది ఉన్నారు. 63,843 గ్రామాల పరిధిలో ఈ తెగలు ఉన్నారు. వీరి కోసం ఐదేళ్ల కాలంలో 79156 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంది. పక్కా ఇల్లు రహదారులు విద్య వైద్యం ఉపాధి తదితర అనేక పథకాలు ఈ డబ్బుల ద్వారా వీరిని అభివృద్ధి చేయాల్సిన అవసరమున్నది.అయితే పథకం ప్రారంభించి ఏడాది కావస్తున్న ఏ ఒక్క ఆదిమ జాతి గిరిజన కుటుంబాలను ఆదుకున్నట్లు తెలియడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండున్నర లక్షల గిరిజన కుటుంబాలు పదివేలకు పైగా చెంచులు ఆదిమ జాతికి చెందిన వారు ఉన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో వీరు నివసిస్తున్న ఆవాసాలకు మౌలిక వసతులు లేవు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేసి ఆదిమ గిరిజన చెంచులను ఆదుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.



అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి గిరిజనులు కనీసం బట్ట ,పొట్ట ఉండడానికి ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ సంవత్సరం జనవరి 15లో ఆవిష్కరించిన పీఎంజన్‌మన్ పథకం నిధులు లేక నీరు గారుతోంది.దేశంలో 700 లకు పైగా గిరిజన ఆదివాసి తెగలున్నాయి.వీటిని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు సుమారు 80 వేల కోట్లు ఐదు సంవత్సరాల లోపు ఖర్చు చేస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటివరకు ఒక్కో భవనం 60 లక్షలతో రెండు భవనాలను నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్మించారు తప్ప ఆదివాసి గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం నయా పైసా ఖర్చు చేయకపోవడం పట్ల అనేక విమర్శలున్నాయి.సమాజానికి దూరంగా అటవీ ప్రాంతంలో నివసించే ఆదిమ జాతి చెంచులకు గిరిజనులను కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు.

ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసమే ఈ పథకాలు

కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగంగా జెన్‌మన్ పథకాన్ని ఇక్కడ అమలు చేస్తున్నాం. రెండు మల్టీపర్పస్ కేంద్రాలు ఇప్పటికే నిర్మించుకున్నాం.సంక్షేమ పథకాలలో భాగంగా వస్తున్న వాటిని ఉపయోగించుకొని గిరిజనుల అభివృద్ధికి పాటుపడుదాం. ఆదివాసి జనజాతి ఆయుష్మ యువజన స్కీమ్ వచ్చింది. వీటిని ఉపయోగించుకొని గిరిజన తెగలు అభివృద్ధిలోకి రావాలని కోరుతున్నాం.

గోపి రోహిత్ ,గిరిజన సంఘం జిల్లా అధికారి

సంక్షేమ పథకాలను ప్రకటించడం కాదు అమలు చేయాలి

కేంద్రంలో మూడోసారి అధికారానికి రాకముందు ప్రధాని మోడీ ఆదివాసి గిరిజనుల కోసం పీఎం జన్ మన్ పథకాన్ని ప్రారంభించారు. జనవరిలో మొదలుపెట్టిన ఈ పథకం ఇప్పటికీ పట్టాలు ఎక్కలేదు. దేశవ్యాప్తంగా ఉన్న ఐదున్నర కోట్ల గిరిజనులకు 80 వేల కోట్లు సరిపోవు. ప్రకటించిన బడ్జెట్ సైతం అమలు చేయకపోవడం వల్ల వీరు అభివృద్ధికి నోచుకోవడం లేదు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆదిమ గిరిజన తెగల కోసం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేసి వీరిని ఆర్థికంగా బలోపేతం చేయాలని కోరుతున్నాం.

ధర్మానాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు

కేటీఆర్ కు విద్యాసం తెలిస్తే మాకు అభివృద్ధి లక్ష్యం

- పాలమూరు ను అభివృద్ధి అడ్డుపడుతున్న కల్వకుంట్ల కుటుంబం
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలోనే వెనుకబడిన ఉమ్మడి జిల్లా అభివృద్ధి జరగకుండా కేటీఆర్ విధ్వాసం సృష్టిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అంటేనే కల్వకుంట్ల కుటుంబం ఒంటికాలిపై నిలబడి జిల్లా అభివృద్ధిని మోకాళ్ళు అడ్డు పెడుతు ందని ఆయన మండిపడ్డారు. కరీంనగర్ వదిలి మహబూబ్ నగర్ జిల్లా కు వలస వచ్చిన కేసిఆర్ ను చేరదీసి గుండెలో పెట్టుకొని అక్కున చేర్చుకుని కేసిఆర్ ను గెలిపించిన మహబూబ్ నగర్ అభివృద్ధి కి ఆటంకం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాలేశ్వరం కంటే ముందు పాల మూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించినప్పటికీ మధ్యలోనే నిలిపి, అదే ఉత్తర తెలంగాణ మెదక్ , కరీంనగర్ లోని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షకోట్ల తో సాగు నీరు అందించే ప్రయత్నం చేశారని అన్నారు. కొడంగల్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లోని అత్యంత వెనుకబడిన ప్రాంతమన్నారు. అక్కడ నివసిస్తున్న ప్రజలు ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేక, ఉపాధి అవకాశాలు లేక వేల సంఖ్యలో వలసలు పోతున్నారని , వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఈ ప్రాంతపు బిడ్డ ముఖ్య మంత్రి గా ఎదిగి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలని తనను ఎన్నుకున్నందుకు వారి రుణం తీర్చుకోవాల్సిన అవకాశం వచ్చి వెనుకబడిన కొడంగల్ ప్రాంతంలో ఇండస్ట్రియల్ ఏరియా గా మార్చే ప్రయత్నంలో భూసేకరణ చేస్తుంటే, ఏమిటికి ఏమి కాలేదని, ఆదిలోనే హంస పాదు అన్నట్లు కేటీఆర్, హరీష్ రావు ప్రజలను ఉసిగొల్పి మొన్న జిల్లా కలెక్టర్ పైనే హత్యాయత్నం చేశారని ఆయన ఆరోపించారు.సిరిసిల్ల, సిద్దిపేట రెండు నగరాలు కూడా 45 కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరాలను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకొని,ఎన్నో ఇండస్ట్రీ లను ఏర్పాటు చేసి, లక్ష ఉద్యోగాలు దాకా అక్కడి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారని, మరి మన మహబూబ్ నగర్ జిల్లా ఏమి పాపం చేసిందని ఆయన విరుచుకుపడ్డారు. వెనుకబడిన కొడంగల్ 75 సంవత్సరాలలో లేని అభివృద్ధి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే కొడంగల్ నియోజక వర్గం లో మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కళాశాల తో పాటు మహబూబ్ నగర్ లో ఇంజనీరింగ్, లా కళాశాల ఏర్పాటు, ఐటిఐ కళాశాల ను అప్ గ్రేడ్ చేసుకొని ఎటిసి సెంటర్ చేసుకొన్నామని, దేవరకద్ర లో డిగ్రీ కళాశాల, జడ్చర్ల లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తా వుంటే సహకరించాల్సిందిపోయి రాక్షసులుగా పాలమూరు ప్రజలమీద పడ్డారని తెలిపారు. గతంలో పోలేపల్లి సెజ్ ఏర్పాటు చేసిన సందర్భంగా మేము ఆనాడు రాజకీయాలు ప్రక్కన పెట్టి, బాధ్యతా రహితంగా కొట్లాడలేదని, కలిసి మెలిసి జడ్చర్ల సెజ్ లో ప్రజలకోసం పనిచేశామని ఇప్పుడు సుమారు 30 వేలమందికి ఉపాధి అవకాశాలు లభించాయని ఆయన చెప్పారు. మీరంటే చేసిన మేలును మరిచిపోతారని, మేము అలా కాదని, మహబూబ్ నగర్ జిల్లా ప్రజల రుణం, ఈ మట్టి రుణం తీర్చుకొంటామని, రానున్న 5 సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారాన్ని అందిస్తామని, మీ హయాం లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కోసం సేకరించిన భూములకు నష్టపరిహారాన్ని కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మేము వారికి నష్టపరిహారాన్ని ఇచ్చామని, మీకు విధ్వంసం చేయడం మాత్రమే తెలుసు, ఎవరైనా సంతోషంగా ఉంటే మీరు కళ్ళలో నిప్పులు పోసుకుంటారని ఆయన చెప్పారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహేందర్ , సిజె బెనహర్, ఏర్పుల నాగరాజు, జేసిఆర్, రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

సదర్ ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ జడ్చర్ల

సదర్ ఉత్సవాలకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని యాదవ సంఘం నాయకులు ఆహ్వానించారు. జడ్చర్ల పట్టణం నేతాజీ చౌరస్తాలో ఆదివారం జరగబోయే సదరు ఉత్సవాలకు శాసనసభ్యులు అనిరుద్ రెడ్డిని వారి నివాసంలో కలిసి ఆహ్వానించడం జరిగింది ఎమ్మెల్యే హాజరవుతానని చెప్పారు ఈ కార్యక్రమంలో సదరు ఉత్సవ కమిటీ అధ్యక్షులు విశ్వేశ్వర్ యాదవ్ , అశోక్ యాదవ్ ,గిరి యాదవ్ , బండ గిరి ప్రసాద్ యాదవ్ , కృష్ణయ్య యాదవ్ ,పాత బజార్ మల్లేష్ యాదవ్ పెద్దపల్లి శ్రీను గోపాల్‌యాదవ్ పాల్గొన్నారు..

హెల్మెట్‌తో బాలుడి ప్రాక్టీస్

నవతెలంగాణ- బాలానగర్



ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జాతీయ రహదారిపై రోడ్డులపైన పోలీసుల సూచనల మేరకు తల్లిదండ్రులకు సూచనలిస్తున్నారు.శనివారం అదే తరంలో ఇంటి వద్ద ఆ పిల్లలు కూడా ఇలా హెల్మెట్ పెట్టుకొని ప్రాక్టీస్ చేస్తున్న సంఘటన బాలానగర్ మండల పరిధి లోని ఉడిత్యాలలో జరిగింది.అ ఇంట్లో బాలుడు ఇలాహెల్మెట్ పెట్టుకొని బుల్లెట్ నడుపుతున్నాడు.

ఆ తొమ్మిది మోటార్ల లెక్క తేలాలి

నవతెలంగాణ- నవాబ్ పేట

కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన వివిధ వార్డులలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన సింగిల్ ఫేజ్, ఐదు హార్స్ పవర్ బోరు మోటార్స్ దాదాపు తొమ్మిది మోటార్ లు కనిపించడం లేదని ఆ గ్రామ యువకుడు తానెం సత్యనారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కి పిటిషన్ ను చేసిన పొంతన లేని సమాధానాలు చెప్పారు అని అవి ఎక్కడ ఉన్నాయి లెక్క తేలాలి అని పట్టుబట్టారు.గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కోసం అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని అంటున్నారు.పై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని విచారణ జరుపాలని డిమాండ్ చేస్తున్నారు.



పత్తిరైతుకు గిట్టుబాటు ధర ఏదీ?

- కల్లాలంలోనే వడ్లు
- నేల పాలవుతున్న పత్తి.
- పంట పండించాం.. కూలీల కొరత
- నిలిచిపోయిన వరి కొనుగోలు కేంద్రం

నవతెలంగాణ బాలానగర్

రైతులు ఈ సంవత్సరం వర్షా ఆధారానికి అప్పులుసప్పులు చేసి తరి గడ్డపంటల సైతం రైతులు అధికంగా పత్తి. మొక్కజొన్న తదితర పంటలు అధికంగా సాగు చేశారు. ఈ సంవత్సరం వర్షాలు అధికంగా కురువడంతో పంటలు ఎక్కువగా పండినాయి.మార్కెట్లో ధర లేకపోవడం కూలీల కొరత కారణంగా చేనులో ఉన్న పత్తి తీయ లేకపోతున్నాం కూలీ రేట్లు పెరగడంతో మహిళా రైతులు పొలం పనులకు తక్కువగా వెళుతున్నారు.

కూలీల కొరతనే కారణమంటున్న రైతన్నలు.

కూలీలు దొరకకపోవడం ఇతర గ్రామాలకు అధిక రేట్లకు వెళ్లటమే కారణమని రైతులు



తెలుపుతూ తెలిపారు ఇతర గ్రామాలకు ఆటోలో వెళ్లి కూలి పని చేసుకుని తిరిగి రాత్రి సమయంలో



ఇంటికి రా వస్తున్నట్లు తెలిసింది. కూలీల కొరత తీవ్రంగా ఉన్నది. వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు.

టోకెన్లు లేదు.

కల్లాల వద్దనే వడ్లు. రైతన్నల ఆవేదన.

ప్రభుత్వఆదేశాల అనుసారం ఇటీవల డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి వద్ద కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల,రాజాపూర్ మండలం తిరుమలాపూర్, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇప్పటివరకు ఖాళీ బస్తాల్లేవు. శాఖ అధికారుల నుంచి టోకెన్లు లేవు. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం పనితీరు ఇలా ఉంది

కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- డీసీసీబీ ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పునుంతల



ప్రభుత్వం ద్వారా రైతులకు మద్దతు ధర కల్పించే దిశగా ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని డీసీసీబీ ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్ల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని ఐకెపి ద్వారా మామిళ్లపల్లి, తాడూర్,పెనిమిల్ల, కంసానిపల్లి గ్రామాల్లో పిఏసీఎస్ ద్వారా మొలగర సెంటర్లను శనివారం ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ సహకారంతో వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి కృషి చేసిన వ్పుడు ఆయన తెలిపారు. రైతులు ఫేమస్ శాతాన్ని చూసుకొని ప్రభుత్వం కల్పించిన మొదటి ధర పొందే విధంగా కొనుగోలు సెంటర్లకు వడ్లను తీసుకురావాలని ఆయన సూచిం చారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సత్తు భూపాల్ రావు, అచ్చంపేట మార్కె ట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత,ఆర్డీవో మాధవి, పాలసీతికరణ చైర్మన్ దొడ్ల నరసయ్య యాదవ్, నోడల్ ఆఫీసర్ షేక్ మహ్మద్, ఏపీఎం సైదులు,సంఘ ముఖ్య కార్యనిర్వహణాధికారి కొత్త రవీందర్ రావు, సంఘ డైరెక్టర్లు కొత్త రవీందర్ రావు, ఆలూరి శ్రీను మార్కెట్ కమిటీ డైరక్టర్లు గోపి రెడ్డి రమేష్ రెడ్డి, పాత్లావత్ కృష్ణ, ఎఈఓ లక్ష్మి రాగ సంధ్య మాజీ జడ్పీటిసి అనంత ప్రతాప్ రెడ్డి, కట్ట అనంతరెడ్డి, వేముల నరసింహా రావు, కాల్వ గోవర్ధన్ రెడ్డి, సుమన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తదితర రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సమస్యలుంటే చెప్పాలి

• అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వనపర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై ఏపీఎం, పీఏసీఎస్‌ల సీఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మొత్తం ఎన్ని పీపీసీలు ప్రారంభమయ్యాయి, ఇంకా ఎన్ని ప్రారంభం కావాల్సి ఉందనే విషయాలపై ఆరా తీశారు. ఏపీఎంలు, సీఈఓ లు తమ పరిధిలో ఉన్న పీపీసీలను ప్రతిరోజు సందర్శించి ధాన్యం తేమ తనిఖీ చేయాలని ఆదేశించారు. ఏ కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం తీసుకోవట్లేదు అనే ఫిర్యాదులు రాకూడదన్నారు. సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ కచ్చితంగా 14 శాతం లోపే ఉండాలని, అంతకు మించి ఎక్కువ ఉంటే కొనుగోలు చేయొద్దన్నారు. తేమశాతం సరిగా వస్తే వెంటనే కొనుగోలు చేసి రైతులకు త్వరగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తూకాలు, గన్నీ బ్యాగులు,తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, కాలిబర్ మీటర్లు ఇంకా ఏమైనా అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డీసీఓ ప్రసాదరావు, సివిల్ సప్లై అధికారి కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు వనపర్తి జిల్లా విద్యార్థిని

నవతెలంగాణ -వనపర్తి రూరల్



వచ్చే నెలలో హర్యానాలో జరిగే జాతీయ స్థాయి సైన్స్‌ఫేర్ కు వనపర్తి మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని భువనేశ్వరి ఎంపికైనట్లు గైడ్ టీచర్ జోతిర్మయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల విజయవాడలో జరిగిన దక్షిణ భారత సైన్స్ ఫెయిర్‌లో భువనేశ్వరి ప్రదర్శించిన కాస్ట్ ఎయిర్ ప్యూరి ఫైయర్ జాతీయ స్థాయికి ఎంపికైందని తెలిపారు. హర్యానాలో డిసెంబర్ 16 నుండి 21 వరకు జరిగే జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో భువనేశ్వరి తన ప్రయోగాన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని భువనేశ్వరి, గైడ్ టీచర్ జ్యోతిర్మయిని డీఈవో గోవిందరాజులు, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డీఎస్ఓ శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, గ్రామస్తులు అభినందించారు.

గ్రూప్-3 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

గ్రూప్-3 పరీక్షలను జిల్లాలో పక్కడబందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టోరేట్లోని సమావేశ మందిరంలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అధికారులు, రూట్ ఆఫీసర్లు, అన్ని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయం 8:30 నుంచి 9:30 వరకు అనుమతించాలని, 9:30 కు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుండి 2.30 వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించి 2.30 గంటలకు గేట్లు మూసివేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత అధికారుల సమక్షంలో ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరా ముందే ఓపెన్ చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు. పరీక్షా హాల్లోకి అభ్యర్థి హాల్ టికెట్, పెన్ను, ఏదైనా గుర్తింపు కార్డు తప్ప మరే వస్తువులు అనుమతించరాదని ఆదేశించారు. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని, జిరాక్స్‌సెంటర్లు మూసి వేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 8,312 మంది పరీక్ష రాయనున్నారని అందుకు గాను 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రూప్ 3 పరీక్ష ప్రాంతీయ సమన్వయకర్త రామ్ నరేష్ యాదవ్, చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

• ఎస్పీ రావుల గిరిధర్



నవతెలంగాణ-వనపర్తి రూరల్

గ్రూప్ 3 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రావుల గిరిధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 31 కేంద్రాల వద్ద 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రాల్లోనికి తీసుకురాకూడదని, అభ్యర్థులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆయన తెలిపారు. మాల్ ప్రాక్టీస్‌పై పట్టుబడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. అభ్యర్థులు ఏలాంటి అపోహలు, ఆందోళనకు గురికాకుండా పరీక్ష రాయాలని సూచించారు.


రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ- వనపరి

గ్రూప్-3 పరీక్ష వల్ల సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు అందరూ గ్రూప్-3 పరీక్షల నిర్వహణలో ఉంటారని, అందువల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరూ కలెక్టరేట్ కు రావద్దని సూచించారు.

కేంద్రాలు ప్రారంభం సరే.. వరి కొనుగోలేది

• బీఆర్ఎస్ నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- పెబ్బేరు

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు సరే కొనుగోలు ఏమైందని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రె స్వామి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్‌రెడ్డి శనివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు సంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అంగు ఆర్భాటాలే తప్పా రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని, రెండు లక్షల రుణ మాఫీ కాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు తక్షణమే జరిపాలని, మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడితే వారికి మద్దతుగా ఆందోళనలు చేపడ్తామని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్,విశ్వరూపం,రాజశేఖర్,సాయినాథ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నింధితులను కఠినంగా శిక్షించాలి

• కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్

నవతెలంగాణ-వనపర్తి

రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో దళితుడిని కొట్టి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు భగత్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. శనివారం వారు వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు పర్యవేక్షణ నిమిత్తం వచ్చిన డీఎస్పీని కలిసి కారణాలు ఏమైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని వ్యక్తిని కొట్టి చంపడం హేయమైన చర్య అని ఇలాంటి సంఘటనలు దళితులు పేద ప్రజలందరికీ భయాన్ని కలిగించేల ఉన్నాయని మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు మల్లేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

• విద్యార్థులను ఇప్పట్టి నుంచే సన్నద్ధం చేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి, హాజరైన అధికారులు

నవతెలంగాణ-వనపర్తి

ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని కేజీబీవీ, ఆశ్రమ, సంక్షేమ పాఠశాలల్లో పదో తరగతి, ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అందుకు గాను డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కేజీబివి, ఆశ్రమ పాఠశాలలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్‌తో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో ఆయా విద్యాల యాలు, పాఠశాలల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత వివరాలను పరిశీలించారు. గత సంవత్సరం ఆయా విద్యాలయాల్లో విద్యార్థులు ఫెయిల్ కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సారి ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా చూసుకోవాలన్నారు. వెనుకపడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ , చురుకుగా ఉన్న విద్యార్థులను మరింత ప్రోత్సహించాలని సూచించారు. చురుకైన విద్యార్థుల జాబితా తయారు చేయాలని వారిని ఐఐటి, ఎన్ఐటి, ఉస్మానియా మెడి కల్ క్యాంపస్ లను సందర్శించి స్ఫూర్తి పొందేందుకు కార్యాచరణ చేపట్టాలని జిల్లా విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి, ఉస్మానియా మెడికల్ క్యాంపస్ లో సీటు పొందే విధంగా సన్నద్ధం చేయాలని సూచించారు. అందుకు జిల్లా యంత్రాంగం నుంచి ఎలాంటి సహకారం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి డాక్టర్లు, అదనపు కలెక్టర్లు, తాను సైతం వచ్చి విద్యార్థులతో మాట్లాడుతామని ప్రతి శుక్రవారం ఒక గంట సమయం కేటాయించాలని సూచించారు. మార్చిలో వార్షిక పరీక్షల అనంతరం ఏప్రిల్ నుండి వివిధ కళాశాలల్లో చెరికకు నిర్వహించే పోటీ పరీక్షలకు ఇప్పటి నుంచే విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈవో గోవిందరాజులు, జీసీడీఓ సుభలక్ష్మి, కేజిబివి ల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం

• డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్



కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్సై,డీవైఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

నేటి సమాజంలో విచ్చలవిడిగా యువతీ యువకులు మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలాంటి యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు గంజాయి, డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం, సమాజాన్ని కాపాడుకుందామని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డికోపుల మహేష్, పాన్‌గల్ ఎస్సై శ్రీనివాసులు యాదవ్ పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పాన్గల్ మండల కమిటీ, మండల కార్యదర్శి కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సై గంజాయి, డ్రగ్స్ నిర్మూలిద్దాం - సమాజాన్ని కాపాడుదాం" అనే నినాదంతో ముద్రించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మేదస్సు, ఆలోచనలు సమాజం అభివృద్ధి వైపు ఉండే విధంగా చదువులు కొనసాగాలని తెలిపారు. సమాజంలో విద్యార్థులు యువత చెడు వ్యసనాలకు బానిస అవుతున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. విద్యార్థులు మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితాలను అధ్యయనం చేయాలని అన్నారు. సకల అనర్థాలకు అరాచకాలకు హత్యలకు ప్రేరణంగా నిలిచే గంజాయి డ్రగ్స్ వాడకం వంటి మత్తు వ్యసనాలను దూరం చేయకుండా సమాజం బాగుపడదని అన్నారు. డ్రగ్స్ మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయాలని అన్నారు. నేటి యువత గంజాయి కొనడానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతేరిచిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వాలు అధికార యంత్రాంగం హడావిడి చేస్తున్నారే తప్ప నిరంతరం నిఘాకొరబడింది. మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం జరుగుతున్నా డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదన్నారు. ఈ సమస్యకు శాస్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలని కోరారు. మత్తు వదులు, యువత మేలుకో అంటూ డీవైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహి స్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు భీమయ్య, సీఐటీయూ మం డల కన్వీనర్ సూర్యవంశం రాములు తదతరులు పాల్గొన్నారు.

క్రీడాలను ప్రోత్సహిస్తాం: ఎంపీ డీకే.అరుణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే. అరుణ

నవతెలంగాణ-ఆత్మకూరు

క్రీడలను ప్రోత్సహిస్తామని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణ అన్నారు. ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా ప్రాంగణం కోసం దేశాయి పద్మజా రెడ్డి రెండెకరాల విలువైన స్థలాన్ని ఇవ్వడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రాంగాణం ప్రహరీ కోసం ఎంపీ నిధుల నుండి రూ.10లక్షలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే మూలమల్ల రహదారి నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతూ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న కులగణన సర్వే ప్రజలను మభ్య పెట్టేందుకేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు రూ. 2,500,వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, రైతు భరోసా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఆత్మకూరు రూరల్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా కార్యదర్శి మరాఠీ అశోక్ కుమార్‌జీ, నాయకులు వల్లభదాస్ అనిల్ గౌడ్, అమరచింత పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ , మేర్వ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

• గౌడ సంఘం నాయకులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకుడు శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-పెబ్బేరు

గౌడ కులస్తులకు ప్రభుత్వము ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడిన టాడి కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించి గౌడ కులస్తులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదాల నివారణకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. టాడి కార్పొరేషన్ ఉద్దేశం వృత్తిలో ఆధునిక పద్ధతులు తేవడంతో పాటు, ఉపాధి అవకాశాలు మెరుగుపరచేందుకని. కానీ నిధుల కేటాయింపు సరిగా లేకపోవడంతో నిరుపయోగంగా మారిందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన డబ్బులతో హైదరాబాదులోని నెక్లెస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన నీరా కేఫ్ రాష్ట్ర గీత కార్మికు లందరి ఆస్తి అన్నారు. ఇది టూరిజం శాఖ ఆధీనంలో ఉండడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే టాడీ కార్పొరేషన్ కు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తెచ్చిన యంత్రాలు, కట్టిన భవనం నిరుపయోగంగా మారిందని దీనిని వెంటనే పునరుద్ధరించాలన్నారు. ప్రతి జిల్లాలో నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు పెట్టి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు. తొమ్మిది నెలల కాలంలో వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా రూ.8 కోట్లు వెంటనే ఇవ్వాలని, 560 జీవో ప్రకారం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు ఉమేష్ గౌడ్, కోశాధికారి రంగస్వామి గౌడ్, యూత్ అధ్యక్షుడు సాయిగౌడ్, నాయకులు రాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ రావుల




వదూవరులను ఆశీర్వదిస్తున్న రావులచంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ -పెబ్బేరు

మాజీ రాజ్యసభ్య సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి శనివారం పెబ్బేరు మండలంలో జరిగిన వివిధ శుభకార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా ఈర్లదిన్నె మాజీ సర్పంచ్ రవీందర్ సోదరుడి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం రామాపురం మాజీ సర్పంచ్ దివంగత గోపాల్ యాదవ్ కుటుంబ సభ్యులను, ఇటీవల గుండె వ్యాధి చికిత్స చేయించుకున్న పెబ్బేరు టౌన్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డిని పరామర్శించారు. అలాగే విలేఖరి భాష ఇంటికి వెళ్లి ఇటీవల వివాహమైన కుమారుడిని ఆశీర్వదించాడు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, వడ్డే రమేష్, మధు, మజీద్, మాధవరెడ్డి, ఆంజనేయులు, కొండల్, బీచుపల్లి, సితార, వెంకటేశ్వర్లు , అఖిల్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకం

• ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్ మాదిగ



నవతెలంగాణ-వనపర్తి

దేశంలో అత్యధిక ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు రిజర్వేషన్లు కల్పించకుండా సామాజిక న్యాయానికి విరుద్ధంగా వ్యవహరించిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, అన్ని అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం వనపర్తి టీఎన్జీవో భవన్‌లో కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లాఅధ్యక్షుడు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడారు. 1965 లోనే ఎస్సీ రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు అందడం లేదని,కనుక ఎస్సీ వర్గీకరణ చేయాలని లోకూర్ కమిటీ కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే దాని చెత్తబుట్టలో పడేసి సామాజిక న్యాయాన్ని అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. మాదిగలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే పది ఏళ్ళు దేశంలో అధికారంలో ఉండి కూడా పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికీ సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను రాష్ట్రాలే చేసుకోవచ్చుని తీర్పు ఇస్తే ఆ తీర్పును కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ లోనే సామాజిక న్యాయ వ్యతిరేకత ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలో ముందుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటిస్తే కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఎస్సీ వర్గీకరణ మీద ముందుకు వెళ్లకుండా రేవంత్ రెడ్డిని నియంత్రించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం నిజాయితీ ఉన్నా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకువచ్చి సామాజిక న్యాయం పట్ల తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాదిగ, నాయకులు టైగర్ జంగయ్య మాదిగ, గంధం గట్టయ్య మాదిగ, అజ్జ పాగ లక్ష్మణ్ మాదిగ, మంద నరసింహ మాదిగ, ఎన్నమోని యాదగిరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని చర్లగ్రామంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మద్దిలేటి ఆధ్వర్యంలో శనివారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బిజ్జ బాబురావు, ఉపాధ్యక్షులుగా బాపనపల్లి శశికుమార్ ప్రధాన కార్యదర్శిగా వడ్డేమాన్ నరేష్, సహ కార్యదర్శిగా బీజ్జరాజు, కోశాధికారిగా బండారి రామస్వామి, మీడియా ఇన్చార్జి బిజ్జఆంజనేయులు కమిటీ కోఆర్డినేటర్‌గా బీజ్జ విజయ్ కుమారంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమి టీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాలల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తామన్నారు. డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని కోరారు.

మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి

• ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సృజన

నవతెలంగాణ -వనపర్తి

జనగణన, నియోజకవర్గా ల పునర్విభజన షరతులను తొలగించి 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సృజన డిమాండ్ చేశారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూ విస్తృత స్థాయి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శనివారం ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా కార్యదర్శి గీత అధ్యక్షతన వనపర్తి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆ మె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 9 ఏండ్లు మహిళా రిజర్వేషన్లను గు రించి పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం సెప్టెంబర్ 19, 2023న చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించిందన్నారు. ఈ చట్టాన్ని దేశంలో జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం అమలు చేయాలని చట్టంలో షరతులు పెట్టిందన్నారు. షరతులను తొలగించి రానున్న అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. భారత జాతీయ మహి ళా సమాఖ్య 22వ మహాసభలు డిసెంబర్ 6,7,8 తేదీల్లో ఢిల్లీలో జరగ నున్నాయన్నారు. ఈ సందర్భంగా ఈనెల 23న హైదరాబాదులో రాష్ట్ర సదస్సుకు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్య దర్శి కె విజయరాములు, మహిళా నాయకులు తదితరలు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం బిచ్చన్న

నవతెలంగాణ -వీపనగండ్ల

దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ఏపీఎం బిచ్చన్న, పాన్‌గల్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి రైతులకు సూచించారు. మండల పరిధిలోని గోపాల్ దిన్నె గ్రామంలో మండల మహిళా సమైక్య ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ వీరయ్య, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు సునీత, వీవోఏ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

హామీ అమలు చేయకపోతే సమ్మె తప్పదు

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులు పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్, పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ రాతపూర్వక హామీ ఇచ్చి నెలరోజులవుతున్నా ఇప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని, ఇచ్చిన రాతపూర్వక హామీ అమలు చేయకపోతే సమ్మె తప్పదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 నుంచి కార్మికులకు రావాల్సిన పెండింగ్ ఏరియర్స్ రూ.43,600, జనవరి నెల నుంచి రావాల్సిన పెంచిన వేతనాలు వెయ్యి రూపాయలు ఇవేమి చెల్లించకుండా బడ్జెట్ లేదని కుంటి సాకులతో కాలం గడుపుతున్నారని ఆయన మండిపడ్డారు. కార్మికులకు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించకుండా అధికారులకు ఇష్టం వచ్చిన రీతిలో వేతనాలు చెల్లిస్తున్నారని, ఇదేమని అడిగితే పనిలో నుంచి తొలగిస్తున్నారన్నారు. ఒక్కరోజు పనికి రాకపోతే వారం రోజులు పనిష్మెంట్ ఇస్తూ వారిని సూపర్వైజర్లు తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. మున్సిపల్ ఆఫీసులో వేతనాల చెల్లింపులో దోపిడీకి పాల్పడుతుంటే మరొకరు కార్మికులను బెదిరించే పనిలోని నిమగ్నమయ్యారన్నారు. కనీసం సేఫ్టీ పరికరాలు ఇవ్వకుండా పని చేయించుకుంటున్నారని, సంవత్సరానికి ఇవ్వాల్సిన దుస్తులు, బ్లౌజులు, సబ్బు, నూనెలు కూడా ఇవ్వకుండా వారితో పని చేయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కమిషనర్ ఇచ్చిన రాతపూర్వక ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, లేదంటే మళ్లీ సమ్మె కొనసాగిస్తామని ఆయన అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో పరుష భవాని, వెంకటయ్య, సత్యం, నరసింహ, మహేష్, సుభాష్, హుస్సేన్, మురళి, రామస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య, ఎల్లమ్మ, లక్ష్మీ భూదేవి, కృష్ణమ్మ, వెంకటమ్మ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినీ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బిజినేపల్లి

క్లాస్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో గాడి సూర్యకళ, సురేందర్ దంపతులు పాలెం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థిని ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న సౌజన్య అనే పేద విద్యార్థినికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు.గత నాలుగేళ్లుగా ఆ అమ్మాయికి సహాయం చేస్తూ ఉన్నత చదువుకు ప్రోత్సహిస్తున్నారు. అమ్మాయి తల్లి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైనుద్దీన్, క్లాస్‌మెంట్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజు, రాఘవేందర్ రెడ్డి, కృష్ణయ్య, పూర్ణ, చంద్రకళ, సంధ్య గాయత్రి పాల్గొన్నారు.

మహిళలను వేధిస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయండి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని గంగారం గ్రామంలో సోషల్ రెస్పాన్స్ బులిటీ అసోసియేసన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం, పోక్సో చట్టం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలనీ షీ టీం ఇంచార్జి విజయలక్ష్మి అన్నారు. షీటీంని సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యాంగ ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నా రు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో చౌరస్తాలలో మండల జిల్లా కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందని, బాధితులు 100 లేదా 8712657676 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. టీ సేఫ్ యాప్ గురించి వివరించారు. భరోసా కేంద్రం కో-ఆడినేటర్ శ్రీలత భరోసా యొక్క సేవలు, పోక్సో చట్టం గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు రాజారాం ప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థులు, షీ టీం మెంబర్ హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, భరోసా టీం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ తగిలి వృద్ధుడి మృతి

నవతెలంగాణ-కోడేరు



మండల కేంద్రానికి చెందిన కుర్వ బెట్టరి సప్పల చిన్న మల్లయ్య (75) శనివారం మధ్యాహ్నం 12 గంటలకు ట్రాక్టర్ తగిలి తలకు గాయమై మృతి చెందాడు. కోడేరులోని పోలీస్ స్టేషన్ వైపు మలుపు తిరిగే ప్రధాన రోడ్‌పై ట్రాక్టర్ తగిలి తలకు గాయమై రక్తం అధికంగా కారిపోయి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతునికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. డ్రైవరు నిర్లక్ష్యం కారణమని స్థానికులు చెబుతున్నారు. మృతుని కుటుంబానికి తగిన ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని, డ్రైవరుపై తగు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి.నరసింహ డిమాండ్ చేశారు.

కార్తీక పూజలో పాల్గొన్న తహసీల్దార్



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల గ్రామంలోని దక్షిణ కాశీ గుండాల అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు తహసిల్దార్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అభిషేకాల నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

మహిళా సంఘాలలో ప్రతిఒక్కరు సభ్యులుగా చేరాలి



వెల్దండ : మహిళా సంఘాలలో ప్రతి మహిళా సభ్యులుగా చేరాల్సిన అవసరం ఉందని కొట్ర గ్రామ వివో-2 గ్రామ మహిళా అధ్యక్షురాలు అమృతం అన్నారు. శనివారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో వివో-2 గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని మహిళల ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ప్రతి మహిళ మహిళా సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా నూతన సభ్యులకు మంగళహారతో సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో వివోఏ లక్ష్మణ్, సంఘం సభ్యులు లక్ష్మమ్మ, ఎల్లమ్మ తదితనేలే పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో ధాన్యం తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందండి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



నవతెలంగాణ-వెల్దండ

రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధర పొందాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైల దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ మార్గమధ్యలో వెల్దండ మండల కేంద్రంలో మంత్రి ప్రయాణిస్తున్న వాహనం పంచర్, మరమ్మత్తు గురి కావడంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అక్కడే ఉన్న రైస్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు నిర్వాహకులు యెన్నం శ్రీనివాసరెడ్డితో వరి ధాన్యం కొనుగోలు రైతులకు చెల్లిస్తున్న ధర తదితర విషయాలపై ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఏమైనా ఉంటే రైతులు అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్ట్యా వరి ధాన్యం సన్నలకు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు. అలాగే ఇప్పటికే రూ.2 లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ చేశామన్నారు. మంత్రి వెంట నాయకులు కలీం, లక్ష్మణ్, ఆనంద్, కుమార్ తదితరులున్నారు.

సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్

- కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-బిజినేపల్లి

సన్నవడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి కలెక్టర్ బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు, లట్టుపల్లి గ్రామాల్లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా ఈ విషయంలో అధైర్య పడాల్సిన అవసరం లేదని, కొనుగోలు జరిపిన 48గంటల్లోపే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయన్నారు. అనంతరం అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వారి ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి తేమశాతం వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులకు ఏమన్నా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని, వెంటనే వాటిని పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి రైతులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. రైతులు తమకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు



కావాల్సిన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు జరిపిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరేలా చర్యలు చేపట్టాలని, ముందస్తుగానే గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, ఐకేపీ ఏపీఎం రజిత, సీసీ కళావతి, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ..

నాణ్యమైన పోషకాహారం, ఉత్తమ విద్య బోధన కేంద్రాలుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బిజినపల్లిలోని 5వ అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా ఎస్పీతో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులు పరిశీలించారు. భోజన నమోదులు, టైం టేబుల్, భోజన మెనూ, ఫుడ్, స్టాక్, అంతేకాకుండా అంగన్వాడీలో ఇచ్చే గుడ్డు నాణ్యతలను స్వయంగా పరిశీలించారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరును కలెక్టర్ పరిశీలించారు. అంతే కాకుండా



అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లల ఎత్తుల, బరువులు స్వయంగా పరిశీలించారు. అంగన్వాడీకి వచ్చే విద్యార్థులకు రైమ్స్‌తో పాటు బొమ్మలతో గుర్తింపు పదాల గుర్తింపులను పరిచయం చేయించాలని అంగన్వాడీ టీచర్‌కు సూచించారు. కలెక్టర్ వెంట నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు, బిజినపల్లి సీడీపీఓ సంగీత, అంగన్వాడీ సూపర్వైజర్ మల్లీశ్వరి, ఎమ్మార్వో జనంపల్లి శ్రీరాములు, డిప్యూటీ ఎమ్మార్వో రవికుమార్, ఆర్ఐ బాలరాజు, పంచాయతీ కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతిగింజ కొనుగోలు చేస్తాం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-కల్వకుర్తి



రైతులు పండించిన ప్రతిగింజ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి, రఘుపతి పేట గ్రామాలలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ మధ్య దళారీల భారిన పడి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నామని చెప్పారు. 10ఏళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అధికారం పోయిందని బాధలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమం పెట్టుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే రైతులకు రుణమాఫీ కింద దాదాపు రూ.18వేల కోట్లు మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. రెండు లక్షల లోపు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేట : మండలంలో ఇప్పలపల్లి గ్రామంలో శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పీఎసీఎస్ ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వింటల్ ఏ గ్రేడ్ రకానికి రూ.2,320 సాధారణ రకానికి ధర రూ. 2,300 అలాగే సన్న వరి రకానికి ప్రతి క్వింటాలకు ధాన్యానికి రూ.500 ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సీఈవో శ్రీను, డైరెక్టర్ నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందేవ్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, పీఏసీఎస్ సిబ్బంది ఉన్నారు.



ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ కర దీపిక విడుదల

నవతెలంగాణ-కందనూలు

ప్రజారోగ్యం-కుటుంబ సంక్షేమమనే కరదీపిక జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం కుటుంబ సంక్షేమం కార్యక్రమాలపై తెలుగులో కరదీపికను రూపొందించడం చాలా అభినందనీయం. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో పనిచేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బందికి ముఖ్యంగా వైద్య అధికారులకు, పర్యవేక్షణ సిబ్బందికి ఏఎన్‌ఎం ఆశా కార్యకర్తలకు ఇందులోని ప్రతి అంశం ఉపయోగపడుతుందన్నారు. రోజువారి విధుల నిర్వహణలో అత్యుత్తమ సేవలందించుటకు వారి సందేహాలను వెంటనే నివృత్తి పరచుటకు ఎంతో ఉపయోగపడుతుందని, దీనిలోని అంశాలు క్షేత్రస్థాయిలో వెళ్లే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణికి సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి, డీపీఓ రేణయ్య, ఏఓ చారి, ఓ.శ్రీను, జగన్, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

పత్తి చేలకు పిల్లల తరలిస్తున్న వాహనాల డ్రైవర్లకు తల్లిదండ్రులకు అవగాహన

- మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తెలకపల్లి

పలక, బలపం పట్టాల్సిన పిల్లలు పత్తి చేల బాట పడుతున్నారని విషయం తెలుసుకుని శనివారం తెలకపల్లి మండల పరిధిలోని గోలగుండంలో విద్యా శాఖ, హెల్ప్ హెల్ప్ లైన్ 1098, పోలీస్ శాఖ, కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆటోలు, జీపులు, బుల్లోరా వాహనాలు తనిఖీలు నిర్వహించి ఆరు మంది పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 18ఏళ్ల లోపు పిల్లలను వాహనాలలో పత్తి చేను పనులకు తరలించరాదని, వారి బంగారు భవిష్యత్తు పాఠశాలలో ఉండి విద్య అభ్యసించాలని కోరారు. ఇకనుంచి ఎవరూ కూడా పత్తి చేలకు రాకూడదని పాఠశాలలో చదువుకోవాలని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రమీల, పోలీస్ శాఖ కానిస్టేబుల్ ఏ.శ్రీనివాసులు, విద్యా శాఖ సీఆర్పీ శ్యామ్, కోనేరు సంస్థ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కో-ఆర్డినేటర్‌లు ఎం.శ్రీనివాస్ యాదవ్, జాకీర్ హుస్సేన్‌లు తదితరులు పాల్గొన్నారు.

మా నీళ్లు మాకు కావాలి

- మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి



నవతెలంగాణ-కొల్లాపూర్

మా నీళ్లు మాకు కావాలని, పీఆర్ఎల్ఐ ప్రధాన కాలువ మూడున్నర కిలోమీటర్లను పూర్తిచేస్తే కృష్ణ నది నీటిని మనం వాడుకోవచ్చని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. శనివారం పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనుల రిజర్వాయర్ ప్రధాన కాలువ పనులను కాలువ వెంట వెళ్తూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల పరిస్థితులు చూస్తే చాలా బాధేస్తుందని మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్న ఈ ప్రాంతం నుంచి రాయలసీమకు 450 టీఎంసీల కృష్ణ నీళ్లు తరలించుక వెళ్లారని, తెలంగాణకు సగం నీళ్లు కూడా వాడుకోలేదన్నారు. అంజనగిరి నుండి ఉదండాపూర్ వరకు ప్రధాన కాలువలను పూర్తి చేసి ఉంటే కరువైన వరకు రిజర్వాయర్లు చెరువులు నింపేందుకు పూర్తిగా అవకాశం ఉండేదన్నారు. కుడికిల నుండి తీర్నాపల్లె దగ్గర ప్రధాన కాలువ డెత్ పనులంతా ఆగిపోయాయన్నారు. ఏదుల రిజర్వాయర్ 6:30 టీఎంసీలు వట్టెం 15.9 టీఎంసీలు కరివేన 19 టీఎంసీలు నింపుతే సస్యశ్యామలమైన పంటలు పండుతాయన్నారు. కరువేనా కొంత పనుల అడ్డం ఉన్న వాటిని పూర్తి చేసి వృద్ధాంతాపూర్‌కు పూర్తిగా నీరు వెళుతుందన్నారు. మూడున్నర కిలోమీటర్ల ప్రధాన కాలువ పనులు చేయనందున నీటిని తీసుకుపోలేకపోతున్నామన్నారు. ఎండాకాలం వ్యాసంలో రైతులకు ఇబ్బందులు లేకుండా పూర్తి పంటలు పండించుకునేందుకు వీలవుతుందన్నారు. కల్వకుర్తి కెనాల్‌కు ఏదుల రిజర్వాయర్ కనెక్ట్ చేసుకున్నామని, నీళ్ల ఇబ్బందులు లేకుండా పంటలు ఎండిపోకుండా పండుతాయన్నారు. మూడున్నర కిలోమీటర్స్ ఒక సంవత్సరం లోపు ప్రధాన కాలువ పనులు పూర్తి చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎవరు క్షమిస్తారు? మిమ్మల్ని అన్నారు ఢిల్లీ టూర్ మానుకొని ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఎంత చెప్పన్నా అధికారులు గానీ నాయకులు గానీ మంత్రులు గాని ఎవరూ వినడం లేదన్నారు. ప్రాజెక్టును చూసేందుకు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పంప్ హౌస్ దాకా చూసి తిరిగిపోవడం ఏంటని ప్రధాన కాలువల వెంట నడిచి చూసి రైతులకు పంటలు నష్టం వాటిల్లకుండా నీటినిచ్చేందుకు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. లేదంటే తురిశ్వాస ఉన్నంతవరకు ప్రాజెక్టుకి పోరాటం చేస్తానని ఇక్కడే దీక్షలు చేపడతానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి

- డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ పట్టణంలో ఉన్న జెడ్పీ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యల రీత్యా ఉదయం, సాయంత్రం పట్టణంలోని జడ్పీ గ్రౌండ్‌లో ప్రజలందరూ వందల సంఖ్యలో వాకింగ్, వ్యాయామం కోసం వస్తున్న అక్కడ మూత్రశాలలు, వాకింగ్ ట్రాక్ లాంటి కనీస వసతులు లేవన్నారు. ఎత్తు పల్లాలుగా, గుంతలు గుంతలుగా ఉండటంవల్ల వాకర్స్‌కు కాళ్ల నొప్పులు, పాదాల నొప్పులు వచ్చి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు మీటింగులు నిర్వహించిన తర్వాత గుంతలుగా ఏర్పడిన గ్రౌండ్‌ను ఇక్కడ ఉన్న మున్సిపల్ అధికారులు చదును చేయకుండా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. సమస్యను తెలపడానికి వెళ్లిన ఏ ఒక్క మున్సిపల్ అధికారి కార్యాలయంలో లేనటువంటి దుస్థితి ఏర్పడిందన్నారు. సమయపాలన పాటించకుండా సమస్యలను పట్టించుకోకుండా ఉన్న అధికారులపైన కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నా అనంతరం మున్సిపల్ కార్యాలయం గేటుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అశోక్, డీవైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి కుర్మయ్య, నాయకులు నవీన్, ఆంజనేయులు, బచ్చల్, వినోద్, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటా సర్వే పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్.రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపట్టిన సమగ్ర సర్వేలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ఈనెల 26వ తేదీ వరకు తూచా తప్పకుండా సర్వే నిర్వహించాన్నారు. అవసరమైతే డేట్ పొడిగించే అవకాశం కూడా ఉందన్నారు. సమగ్ర సర్వేపై కొంతమంది అపోహలు వెళ్లబుచ్చుతున్నారు. ఎలాంటి అపోహలు బెంగ పడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వేమా రెడ్డి, బొజ్జ కృష్ణా రెడ్డి, గుజ్జుల పర్వతాలు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, ఏఈఓ ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆపన్నహస్తం ఎదురుచూపులు

- రెండు కిడ్నీలు ఫెయిల్
- చికిత్స కోసం తంటాలు పడుతున్న నిరుపేద కుటుంబం
- కిడ్నీ మార్పుకు రూ.7లక్షలు అవసరమంటున్న వైద్యులు
- 22 ఏళ్లకే ప్రతిరోజూ డయలసిస్‌తో నరకయాతన అనుభవిస్తున్న గోరటి భరత్ కుమార్



నవతెలంగాణ-వెల్దండ

ఆడుతూ.. పడుతూ.. స్నేహితులతో సరదగా గడుపుతూ విద్యాభ్యాసం చేసే వయసులో మహమ్మారి రోగం ఆ విద్యార్థి జీవితాన్ని చిన్నాభిన్నం చేసి ప్రాణాపాయ స్థితికి చేర్చింది.వెల్దండ మండల పరిధిలోనీ కుప్పగండ్ల గ్రామానికి చెందిన 22ఏళ్ల గోరటి భరత్ గత కొన్ని రోజులుగా కిడ్నీల సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరాడు. ఆస్పత్రి వైద్యులు భరత్‌కు వైద్య పరీక్షలు చేయగా అతని రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బతినట్లు గుర్తించారు. భరత్‌కు ప్రతిరోజూ డయాలసిస్ చేస్తూ చికిత్స అందిస్తున్నారు. ప్రతిరోజూ డయాలసిస్ వల్ల భరత్ కిడ్నీల సమస్య మెరుగయ్యే పరిస్థితి లేకపోవడంతో ఎలాగైనా ఒక కిడ్నీ మార్పుకు ఆస్పత్రి వైద్యులు సూచన చేశారు. ఒక కిడ్నీ మార్పుకు దాదాపు రూ.7లక్షల వరకు ఖర్చు పెట్టుకునే స్తోమత లేక, భరత్ ప్రతి రోజూ డయాలసిస్ తదితర ఆస్పత్రి ఖర్చులకు భరత్ కుటుంబం నానా ఇబ్బందులు పడుతూ భరత్‌కు చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే బంధువులు, స్నేహితులు తోచిన సహాయం చేసి వారి కుటుంబానికి బాసటగా నిలుస్తున్నా భరత్ కిడ్నీ మార్పు సమస్యకు అయ్యే డబ్బు వారి వద్ద లేకపోవడంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. భరత్ తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు దాతల సహాయం కోసం ప్రయత్నం చేస్తున్నా కిడ్నీ మార్పుకు కావాల్సిన డబ్బు సమకూరడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భరత్ డయాలసిస్ సమస్య నుంచి బయట పడాలంటే కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం కిడ్నీ మార్పు. కిడ్నీ మార్పు కోసం దాతలకు సహాయం కోసం నవతెలంగాణతో వారు మాట్లాడుతూ ఎవరైనా కిడ్నీ మార్పు దాతలు ముందుకు రావాలని కోరారు. సహాయం చేయాలనుకునే దాతలు NAME: GORATI BHARAT, AC/NO: 50100690384670, IFSC CODE: HDFC0004380, ఫోన్ పే నెంబర్: 9347034974 నెంబర్లకు సహాయం చేయాలని కోరారు.

మున్సిపాలిటీ పరిధిలో పశు గణన

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ మండలం ఉయ్యాలవాడ మున్సిపాలిటీలో పశు గణన చేపట్టారు. భారత్ పషధాన్ అనే యాప్‌లో రైతుల వివరాలు, పశువులు, గొర్రెలు, మేకలు, కుక్కలు, కోళ్ళు మొదలగునవి ఆన్‌లైన్ ద్వారా నమోదు చేశారు. రైతులు తమ వివరాలు, తమ పశువుల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్పన, డాక్టర్ సంతోష్, వీఏ అరుణ్, వీఏ సన, ఓఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటీ నిరక్షరాస్యత సర్వే

నవతెలంగాణ- గట్టు



మండల పరిధిలోని జోగన్ గట్టు గ్రామంలో శనివారం స్వచ్ఛంద సంస్థ నవ భారత అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి నిరక్షరాస్యు లను 22 మందిని గుర్తిం చారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎల్పి స్టేట్ కోఆర్డీనేటర్ డాక్టర్ జగదీశ్వర్ గౌడ్ ఎంపీడీవో చెన్నయ్య ఎంఈఓలు జి సురేష్,నల్లారెడ్డి రిసోర్స్‌పర్సన్ వెంకటేశ్వర్లు , సీఆర్పీలు శ్రీధర్, రమేష్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ - 3 పరీక్షల సౌకర్యాల పరిశీలన

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గ్రూప్-3 పరీక్షల నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ పరిశీలించారు.శనివారం జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్ హైస్కూల్ , నోబుల్ హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన గ్రూప్ -3 పరీక్షల కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులు, హాల్ టికెట్ నంబర్ల చార్ట్, బయోమెట్రిక్, సీసీ టివి ల ఏర్పాటు, బ్లాక్ బోర్డులు, బెంచీలు ఇతర ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, రీజినల్ కో-ఆర్డినేటర్ రామ్మోహన్, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దానం చేసే దాతృత్వం కొందరికే..

• జడ్జి గంట కవితాదేవి



నవతెలంగాణ - అయిజ రూరల్

ఆస్తులు అంతస్తులు చాలామందికి ఉంటాయని, వాటిని దానం చేసే దాతృత్వం కొందరికే ఉంటుందని జడ్జి గంట కవితా దేవి అన్నారు. సినీ డైరెక్టర్ ఎస్ శంకర్ పెళ్లిరోజును పురస్కరించుకొని డిస్టిక్ సెక్రెటరీ అథారిటీ ఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులకు ఘంటా కవితా దేవి విద్యార్థినిలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్జి మాట్లాడుతూ బాలికల కు బాల్యవివాహాలు, విద్య పై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నేటి సమాజానికి ఆదర్శప్రాయులుగా పేదవారి చదువులకు కావలసిన ఆర్థిక సహాయాన్ని, కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శవంతంగా నిలిచారని సమాజంలో డబ్బు చాలామంది దగ్గర ఉంటుందని ఆ డబ్బులు ఆపదలో ఉన్నవారికి, పేదవారికి ఇచ్చే దాతృత్వం కొందరికే ఉంటుందన్నారు. పుస్తకాల దాత చింతకుంట విష్ణును కొనియాడారు. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. నేటి సమాజానికి అనుగుణంగా లఘుచిత్రాలు తీస్తున్న షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ శేషు (ఉరి)లఘుచిత్ర పోస్టర్ ను బాలికల ఆధ్వర్యంలో బ్యానర్ రిలీజ్ చేస్తూ ,ఇలాంటి లఘుచిత్రాలను మరెన్నో తీయాలంటూ అభినందించారు. డిప్యూటి జడ్జి రాజేందర్, చైల్డ్ వేల్ఫర్ కమిటీ సభ్యురాలు జయభారతి, బాలల సంహరక్షణ సభ్యులు రవి, కంచుపాడు మాజీ సర్పంచ్ శేషన్ గౌడ్, ఎస్వో బసమ్మ, కస్తూర్బా బాలికలు, పీవీ నరసింహ, వెంకట్రాములు పాల్గొన్నారు.

తిమ్ములమ్మ,కంభాయ్యకి నివాళ్లు



నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం కేటిదొడ్డి మండలం మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ తిమ్ములమ్మ , నేటయ్యల కంభాయ్య అనారోగ్యంతో మృతి చెందారు.వెంటనే విషయం తెలుసుకొని శనివారం వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,శ్రీ రాములు, గంజిపేట రాజు, చింతరేవుల ముని మౌర్య,మాజీ ఎంపిటిసి తిమ్మప్ప,రవి, వడ్డే తిమ్మప్ప,రాముడు తదితరులు ఉన్నారు.

అంభాభవాని రాథోత్సవానికి ఎమ్మెల్యే దంపతులకు ఆహ్వానం



నవతెలంగాణ గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి కి శనివారం గట్టు మండల కేంద్రానికి చెందిన శ్రీ సోమవంశియా సహసార్జునక్షత్రియ (ఖత్రి) సమాజ్ వారు శ్రీ మాత అంభాభవాని దేవస్థానం రాథోత్సవనికి ఆహ్వాన పత్రికను అందించారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పీఏసీఎస్ డైరెక్టర్ సుభాన్, గట్టు మండల క్షత్రియ సమాజ్ నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్ ఫోర్త్‌లో రవి ప్రతిభ

నవతెలంగాణ - మల్దకల్



మండల పరిధిలోని దాసరపల్లి గ్రామా నికి చెందిన రవి తండ్రి సత్య రెడ్డి వ్యవ సాయ కుటుంబ. ఈ నేపథ్యం ఇందులో భాగంగా తల్లి దండ్రులు ,గురువులు సహాయ సహ కారాలు అందించినందుకు ఆ విద్యార్థికి వచ్చిన ఫలితానికి వారి తల్లిదండ్రులు గురు వులు సంతోషించారు.అలాగే తోటి మిత్రులు బంధువులు గ్రామ ప్రజలు పెద్దలు ఇంకా ముందు భవిష్యత్తులోపై స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

పీజీలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



CPGET-2024 ఎంట్రన్స్ రాసి సీటు పొందని విద్యార్థులకు గద్వాల పట్టణంలోని పీజీ సెంటర్లో ఎం.ఎ.తెలుగు, ఎం .ఎ.ఇంగ్లీషు, ఎం.కాం కామర్స్, ఎం.ఎస్సీ కం ప్యూటర్ సైన్స్ కోర్సులలో సీట్లు అందు బాటులో ఉన్నాయని, అర్హులైనవారు 19వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా వివరాలకు 7989692288, 9618156884 నెంబర్లలో సంప్రదించలన్నారు.

నేడు సీడ్ పత్తి రైతుల సమస్యలపై సమావేశం

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అధ్యక్షతన సీడ్ పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీడ్ పత్తి రైతుల ఏర్పాటు చేసినట్లు జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సీజన్ ప్రారంభం కావడంతో రైతు డిమాండ్లు, ప్రధాన సమస్యలపై సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి సీడ్ పత్తి రైతులు హాజరుకావాలని కోరారు.

సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర

• ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ - ధరూర్

మండలంలో మార్లబీడు గ్రామం లో ఎంబీ హార్మోను సంఘం స్త్రీల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాస్టరమ్మ పి సుశీల సారథ్యంలో ఒకరోజు స్త్రీల సదస్సు నిర్వహించారు ముఖ్య అతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని మాట్లాడుతూ కుటుంబ బరువు బాధ్యతలు మోయడంతో పాటు సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తారన్నారు. అలాంటి మహిళల కోసం ప్రతి ఏటా స్థానిక చర్చిలో ప్రత్యేకంగా ఒకసదస్సు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామేశ్వరమ్మ కురుమన్న నాయకులు శ్రీరాములు దేవదాసు మారెప్ప నాగరాజు ఆశన్న కృష్ణతదితరులు పాల్గొన్నారు.

2 ఎకరాల్లో సీడ్ పత్తి సాగు...

32 క్వింటాళ్ల దిగుబడి

• రూ.12 లక్షల ఆదాయం
• రైతు డిల్లన్నకు ప్రశంసల వర్షం



నవతెలంగాణ -జోగులాంబ గద్వాల

సీడ్ పత్తి సాగు చేసి అత్యధిక పంట పండించడమే కాకుండా అధిక ఆదాయం పొందిన రైతుకు ప్రశంసల వర్షం కురుస్తుంది. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కేశవరం గ్రామానికి చెందిన బోయ డిల్లన్న తన 2 ఎకరాలలో సీడ్ పత్తి సాగు చేసి అధిక ఆదాయం పొందారు. నడిగడ్డలో కమర్షియల్ పంటగా పేరొందిన సిడుపత్తి సాగు దేశంలోనే పేరుగాంచిన విషయం తెలిసిందే. గత 25 ఏళ్లుగా రైతులు సీడ్ పత్తిని సాగు చేయడం ఆనవాయితీగా మారింది. ఇదే క్రమంలో బోయ డిల్లన్న మే 15న సీడ్ పత్తి విత్తనాలను తన పొలంలో నాటాడు. జూన్ మొదటి వారంలో సీడ్ పత్తి క్రాసింగ్ ప్రారంభించి దాదాపు 55 రోజులు క్రాసింగ్ చేశాడు. తన ఇంటిలోని నలుగురు కుటుంబ సభ్యులతో పాటు మరో నలుగురు కూలీలను ఏర్పాటు చేసుకున్నాడు. మొత్తం ఎనిమిది మంది 2 ఎకరాలను క్రాసింగ్ చేయగా 32 క్వింటాల సీడ్ పత్తి దిగుబడి సాధించాడు. 32 క్వింటాల సీడ్ పత్తిని జిన్నింగ్ ఆడించగా 20 క్వింటాళ్ల పత్తి గింజలు, 12 క్వింటాళ్ల దూది వచ్చింది. 20 క్వింటాళ్ల పత్తి గింజలకు రూ.10.50 లక్షలు రాగా దూదికి రూ.1.50 వచ్చాయి. దీంతో రైతుకు మొత్తం 12 లక్షల ఆదాయం వచ్చింది. అందులో కూలీలకు, పురుగుమందులు, రసాయనిక మందులు, ఇతర వ్యవసాయ ఖర్చులు మొత్తం రూ.3 లక్షల దాకా ఖర్చు వచ్చింది. మొత్తం ఆదాయం రూ.12 లక్షల లో రూ.3 లక్షలు ఖర్చులకు పోను రూ.9 లక్షలు మిగులుబాటు అయినట్లు రైతు తెలిపారు. మై సీడ్ 777 కంపనీ విత్తనాలు సాగుచేసినట్లు తెలిపారు.

2 ఎకరాలకు... రూ.12 లక్షల ఆదాయం



2 ఎకరాలలో సీడ్ పత్తి సాగు చేశాను. రూ.12 లక్షలు ఆదాయం పొందాను. సీడ్ పత్తి సాగు చేయడం ఆన వాయితీగా వస్తోంది. గత 20 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నాను. గత సంవత్సరం కూడా మంచి ఆదాయం వచ్చింది. కుటుంబ సభ్యులతో కలిసి చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

బోయ డిల్లన్న
కేశవరం గ్రామం అయిజ మండలం

గ్రూప్-3 అభ్యర్థులు సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలి

• బి ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈనెల 17,18 తేదీలలో గ్రూప్-3 పరీక్షలు జరుగుతున్నందున పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందు (ఉ.9.00 నుండి 9.30 గంటలకు) (మధ్యాహ్నం 2.30 గంటలకు) చేరుకోవాలని అనంతరం గేట్లను మూసి వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుంచి తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోని, దానిపై తాజా పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, అనుమతించడం జరగదని తెలిపారు.అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఒరిజినల్ ఐడి కార్డు తీసుకెళ్లాలని సూచించారు. జిల్లాలో 8570 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్న అవసరం మేరకు 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెంటర్ల వారీగా సాయుధ చైతన్య ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలో 456, జ్ఞానప్రభ జూనియర్ కాలేజీలో 288, శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీలో240, సరస్వతి స్కూల్ ఇంగ్లీష్ మాధ్యమంలో 240, శ్రీ సరస్వతి టాలెంట్ హైస్కూల్‌లో 288, ఇండో ఇంగ్లీష్ హైస్కూల్‌లో 240, మాంటిస్సోరి ట్రాడిషన్స్ హైస్కూల్‌లో 240, దయానంద విద్యా మందిర్ హైస్కూల్‌లో 192, గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ లో 360, గవర్నమెంట్ జూనియర్ కాలేజి ఫర్ గర్ల్స్ లో 228, ఎం.ఎ.యల్.డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజి లో 564, గవర్నమెంట్ జూనియర్ కాలేజి లో 432, అబ్రహాం మెమోరియల్ హై స్కూల్ లో 240, విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్ లో 231, నవోదయ డిగ్రీ కాలేజి ఫర్ ఉమెన్ లో 408, కాకతీయ హై స్కూల్ లో 240, గవర్నమెంట్ హై స్కూల్ ఫర్ బాయ్స్ లో 360, కోటం మాణిక్యమ్మ జూనియర్ కాలేజి లో 240, విశ్వ భారతి టెక్నో ష్లే స్కూల్ లో 408, ఎస్ వి ఎం డిగ్రీ అండ్ పీజీ కాలేజి లో 731, శ్రీ కృష్ణవేణి జూనియర్ కాలేజి లో 312, ఎస్ వి ఎం కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ లో 384, గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ హై స్కూల్ లో 384 మొత్తం 8,570 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అభ్యర్థులంతా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను పాటిస్తూ, ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఈ సందర్భంగా తెలిపారు.

గ్రూప్-3 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు

• జిల్లా వ్యాప్తంగా 25 పరీక్షా కేంద్రాల్లో హాజరు కానున్న 8570 మంది అభ్యర్థులు
• పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు
• అభ్యర్థులు సూచించిన నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలి: జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 17, 18 తేది లలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగునున్న గ్రూప్-3 కేంద్రాల వద్ద జిల్లా లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలియజేశారు.గద్వాల్ జిల్లా కేంద్రంలోని 22 పరీక్ష కేంద్రాలు, ఎర్రవల్లి చౌరస్తా లో 3 పరీక్షా కేంద్రాలు మొత్తం 25 కేంద్రాల వద్ద సుమారుగా 170 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.ఈ నెల 17వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి 5.30 గంటలకు పరీక్ష జరగనుంది.మరలా సోమవారం 18వ తారీఖున ఉదయం 10 గంటల నుండి 12.30 గంటల వరకు పరీక్షా సమయాన్ని నిర్ణయించారు.జిల్లా వ్యాప్తంగా 8,570 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. అందుకు సంబంధించి 5 రూట్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు ఉంటుందని తెలిపారు. పరీక్ష రాయడానికి పరీక్షా కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఉదయం 9.30 గంటలు లోపు,మధ్యాహ్నం అయితే 14.30 గంటల లోపు హాజరుకావాలి. తెలుపబడిన సమయాలకు పరీక్షా కేంద్రాల మెయిన్ గేట్లను మూసివేయడం జరుగుతుంది. అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి తీసుకుని రాకూడదు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. మాల్ ప్రాక్టీస్ నకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారి నియమ నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష కేంద్రం 500 మీటర్ల దూరం వరకు ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉండకుండా చూసుకోవాలని తెలిపారు.పరీక్షా హైస్కూల్ ఎస్ క్యాంపస్ లో 432 ,మెయిన్ క్యాంపస్ లో 432, నోబుల్ హై కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను సెల్ ఫోన్ లను, చేతి గడియారాలను, క్యాలిక్యులేటర్లను అనుమతించడం జరగదని అభ్యర్థులు గమనించి ముందు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏర్పాటు చేసిన ఐదు రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జిగా ఉంటూ, ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద డిఎఫ్ఎండి, హెచ్హెచ్ఎండి లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. మహిళ అభ్యర్థులకు ప్రత్యేకంగా మహిళా సిబ్బంది ద్వారా తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యల తలెత్తకుండా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ద్వారా బందోబస్తు చర్యలను చేపడుతున్నట్లు తెలియజేశారు. ఎలాంటి అత్యవసరం సమయంలోనైనా అభ్యర్థులు డయల్-100 ద్వారా పోలీసు యంత్రాంగం సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. పరీక్షా పత్రాల మరియు జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రూప్-3 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి అపోహలకు,ఆందోళనకు గురికాకుండా పరీక్షకు హాజరుకావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రూప్ - 3 పరీక్షా కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే అధికారులు మరియు సిబ్బందికి డి.ఎస్పి సత్యనారాయణ సమావేశం ఏర్పాటు చేసి బ్రీఫింగ్ చేశారు.

రైతు, కార్మిక ప్రజల జీవనోపాధిని రక్షించాలి

• సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య
• 26న నిరసనలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతు, కార్మిక ప్రజల జీవనోపాధిని రక్షించాలని, ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న జరగు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు నిచ్చారు. జోగులాంబ గద్వాల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు.మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక కోడ్స్ వల్ల కనీస వేతనం , ఉద్యోగ భద్రత -సామాజిక భద్రత- ఎనిమిది గంటల పని దినం-ట్రేడ్ యూనియన్ హక్కు వంటి హామీలను రద్దు చేస్తున్నారు. ఈ నాలుగు కార్మిక కోడ్స్‌ను రద్దు చేయాలని కార్మిక సంఘాలు సంవత్సరాలుగా పోరాడుతున్నాయి. రైతు, కార్మికుల పోరాటాల పట్ల కేంద్ర పాలకులకు ఎలాంటి స్పందన లేదు .కేంద్ర బీజేపీ ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నవంబర్ 26న నిరసన కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా నిర్వహించాలని ఎస్కేయం, కేంద్ర కార్మిక సంఘాల వేదిక పిలుపు నిచ్చాయి. విపరీతంగా పెరుగుతున్న పంటల ఖర్చు, 12-15 శాతం కంటే ఎక్కువగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న పరిస్థితులలో నిత్యావసర వస్తువులను కొనుగోలు చేయలేని దుస్థితి కొనసాగుతుంది. అయినా పంటల మద్దతు ధరలను ప్రతి సంవత్సరం కేవలం 2 నుండి7 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం పెంచుతుంది. 2024-2025 సంవత్సరానికి మద్దతు ధరలను కేవలం 5.35 శాతం పెంచి వరి క్వింటాల్ కు 2300 నిర్ణయించింది. కానీ రైతుల డిమాండ్ ప్రకారం(సీ2ం50) పంటల పెట్టుబడి ఖర్చుకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలను పెంచడం లేదు. మద్దతు ధరలను నిర్ణయించడం లేదు. కొనుగోలు హామీని కూడా ఇవ్వటం లేదు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల వేదిక కేంద్ర పాలకుల ముందు రాత పూర్వకమైన హామీలు ఇచ్చి సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క దానిని నెరవేర్చలేదు. దీనికి నిరసనగా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున దేశవ్యాపితంగా 500 జిల్లాలలో రైతులు కార్మికులు ప్రజాసంఘాలన్నీ సంయుక్తంగా నిరసనల కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.పై డిమాండ్లపై నిరసనలు తెలంగాణ రాష్ట్రవ్యాప్త విస్తృత ప్రచారం కొరకు నవంబర్ 18న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నాం. సదస్సు ను జయప్రదం చేయాలని కోరు తున్నాం.రౌండ్ టేబుల్ సమావేశంలో నవంబర్ 26న జరిగే నిరసనల కొరకు విస్తృతంగా గ్రామాలు, మండలాలలో ప్రచారం చేయాలి. అన్ని ప్రజాసంఘాలను కలుపుకొని రైతు, కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయాలి. కార్యక్రమంలో జోగులాంబ జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్ గద్వాల జిల్లా కమిటీ కన్వీనర్స్, ఆశన్న, షేక్ ఖాజ మైనద్దీన్, తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కార్యదర్శి, జిల్లా నాయకులు నాగరాజు,కోటన్న తదితరులు పాల్గొన్నారు.

18న ప్రజాభిప్రాయ సేకరణ

• కలెక్టర్ బి ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ సామాజిక, విద్య విషయాలకు సంబంధించి వెనుకబడిన తరగతుల ప్రజానీక స్థితిగతులను పరిశీలించుటకు ఏర్పాటు అయిన తెలంగాణ బీసీ డెడికేషన్ కమిషన్ చైర్మన్ బుసని వెంకటేశ్వరరావు ఐఏఎస్ (రిటైర్డ్) రాష్ట్రంలో పర్యటిస్తూ బహిరంగ విచారణ నిర్వహిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ జరపనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ డెడికేషన్ కమిషన్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 18వ తేదీన (సోమవారం) ఉదయం 11:30 నుండి సాయంత్రం 3:00 గంటల వరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు సామాజిక, విద్యా విషయాలలో కమిషన్ బృందానికి వ్యక్తులు, కుల సంఘాల ప్రతినిధులు మౌలిక మరియు నమోదు కాని అసోసియేషన్లు, వాదనలకు మద్దతుగా వారి దగ్గర ఉన్న సమాచారం, సమర్పణలు , అభ్యర్థనలు మరియు సలహాలు, ఆక్షేపణలను రాతపూర్వకంగా తెలంగాణ బీసీ డెడికేషన్ కమిషన్ బృందానికి అందజేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

ఆగని ఆర్గనైజర్ల ఆగడాలు

• ఫెయిల్ కాకున్నా ఫెయిల్ చేస్తూ నట్టేట ముంచుతున్న వైన్యం.
• ఆర్గనైజర్ల ఆగడాలపై చర్యలు తీసుకోవాలి : రైతు

నవతెలంగాణ - మల్దకల్



మండలం స్థానిక జీడి పత్తి రైతు గోవిందు ఆవేదన జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్గనైజర్ల ఆగడాలు అంతా ఇంతా కాదు. రోజురోజుకు ఆర్గనైజర్ల ఆగడాలు పెరిగిపోతున్నా వారిపై వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోకపోవడం హేయమైన చర్య అంటూ ఓ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత సమీప బంధువైన ఆర్గనైజర్ల వ్యాపారం మాత్రం దానికి ఎటువంటి సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఆర్గనైజర్లు.పూర్తి వివరాల్లోకి వెళితే.. మల్దకల్ మండలంలోని మల్దకల్ గ్రామానికి చెందిన గోవిందు అనే రైతు సద్దనోనిపల్లి గ్రామానికి చెందిన సొంత బంధువు స్వయాన మామ కొడుకు బెల్లం నర్సింహులు అనే ఆర్గనైజర్ దగ్గర వేద కంపెనీ సీడ్ విత్తనాలను తీసుకొని పంట సాగుచేశారు.అయితే గోవిందు అనే రైతు తమ పండించిన విత్తనాలను ఫెయిల్ కాకున్నా ఆర్గనైజర్ ఫెయిల్ అయ్యాయని చెబితే రైతు గోవిందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో తమ ఫలితాలను సరి చూసుకోని వ్యవసాయ శాఖ ఇచ్చినటువంటి లిస్టులో ఫెయిల్ అయినట్లు లేదు. ఫెయిల్ కాకున్నా ఫెయిల్ అయ్యాయని చెబుతూ రైతులను నట్టేట ముంచు తున్న ఆర్గనైజర్ల మోసాలను ఎండగట్టాలని కావున ఇలాంటి దోపిడి ఆర్గనైజర్లపై వ్యవసాయ శాఖ, కంపెనీలు కఠిన చర్యలు తీసుకోవాలని రైతు గోవిందు కోరారు.

తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



నవతెలంగాణ -మల్దకల్

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న కారణంగా తల్లి దండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు.పరీక్షల వరకు ఇంటిదగ్గర ఇతర పనులు చెప్పకుండా చదువుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పాఠశాలలో ప్రతిరోజు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని విద్యార్థులందరూ ప్రత్యేక తరగతులకు హాజరయ్యేలా చూడాలని కోరారు.విద్యార్థులకు పదో తరగతి అనేది మొదటి మెట్టు అని,జీవితంలో ఒక మంచి లక్ష్యం సాధించే దిశగా అడుగు వేయటానికి పదవ తరగతి ఉత్తీర్ణత తో ముందడుగు వేయాల్సిందిగా అందుకొరకు అహర్నిశలు కృషి చేయాల్సిందిగా తెలపడమైనది. ఈ సమావేశంలో అపార్ ఐడి యొక్క ప్రాముఖ్యతను తెలియపరచడం జరిగినది. అదేవిధంగా విద్యార్థులు ఎవరూ కూడా డ్రగ్స్ కు బానిసలు కాకుండా చూడాలని, మాదకద్రవ్యాల వినియోగం యొక్క పర్యవసానాలను తెలియజేయాలన్నారు. పాఠశాలకు దీర్ఘకాలంగా గైర్హాజరైనటువంటి విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి జ్యోతి భాస్కర్ మనెమ్మ రమణమ్మ ,జాకీర్ హుస్సేన్ , నాగేశ్వర రావు , జయమ్మ, పద్మ ప్రశాంతి,నాగరాజు,గీత,ప్రదీప్ సి అర్ పి పరమన్న తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల తహసీల్దార్ పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

• ఉద్యోగ సమైక్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకేపోగు రాములు మాదిగ

నవతెలంగాణ -ఇటిక్యాల

ఇటిక్యాల తాసిల్దార్ పై చేయి చేసుకున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆకేపోగు రాములు (మై రాముడు) మాదిగ ఉద్యోగ సమైక్య తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటిక్యాల మండల తహసీల్దార్ నరేందర్ ను గత కొద్దిరోజులు క్రితం మండల తహసీల్దార్ కార్యాలయంలో. మునగాల,నక్కలపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు తాహసీల్దారు పై బూతులు తిడితూ నీళ్ల బాటిల్‌తో కొట్టడం , ఆఫీస్ ఫైళ్ళని చిందర వందరగా పడవేసి కులం పేరుతో దూషించిన వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. .వీరిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. చట్టాలుపై పోలీస్ వ్యవస్థపై వీరికి గౌరవం లేకుండా పోతుందన్నారు. ఎస్సీల పై దాడులు చేసే అవకాశముందన్నారు.ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా మండల నాయకులు ధర్మతేజ, ప్రవీణ్ కుమార్ , ప్రణవ్ కుమార్, సునీల్ కుమార్ పాల్గొన్నారు



పదోన్నతితో ఉత్సాహం పెరుగుతుంది : ఎస్పీ

నవతెలంగాణ నారాయణపేట



జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న పిసి నం. 2799 రాములు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతంను ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. ఎస్పీ హెచ్ సి ర్యాంక్ పట్టీలు ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ పాల్గొన్నారు.

విద్యార్థులకు మహిళ చట్టాలపై అవగాహన

నవతెలంగాణ నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పోక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్, గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని తదితర అంశాలపై విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు సిటీం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలపై, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘా యిత్యాలను అరి కట్టాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యుక్తవయసులో ఉన్న పిల్లలు, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా వేధింపులకు గురి చేసిన, వేధిస్తున్న ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు సమాచారం ఇవ్వాలని, సి టీం పోలీస్ సెల్ నెంబర్ 8712670398 కు సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112 లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ- నారాయణపేట

నారాయణపేట కలెక్టరేట్ లోని ఛాంబర్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ, వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లు, సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పై జిల్లా అధికారులతో సమీక్ష జరిపారు. ఆది సోమవారాల్లో జరిగే గ్రూప్ 3 పరీక్షను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని సివిల్ సప్లై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాలలో అవసరమైనన్ని టార్పాలిన్లు, డిజిటల్ మైక్రో మీటర్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్ల విషయంలో చర్చించారు. సామాజిక సర్వే ప్రక్రియ ఎంతవరకు వచ్చిందని ప్రశ్నించారు. సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో సర్వే మందకొడిగా సాగుతోందని, స్పీడ్ అప్ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. సర్వే సమగ్ర వివరాల డాటా ఎంట్రీ కి ఎంతమంది ఆపరేటర్లు అవసరమో గుర్తించి సోమవారం నుంచి డాటా ఎంట్రీ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. డాటా ఎంట్రీ కోసం మీసేవ ఆపరేటర్లను కూడా వినియోగించుకోవాలన్నారు. అవసరమైనన్ని కంప్యూటర్లు ఉన్నాయా ? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. సర్వే పూర్తి వివరాలపై డిపిఓ నివేదికను కోరారు. సర్వే పూర్తిచేసిన ఫారాల భద్రత స్టోరేజ్, ఎంపీడీవో, కమిషనర్లదే అని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం, ఆర్డీవో రామచందర్, సంబంధిత జిల్లా అధికారులు,మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి రద్దు : కలెక్టర్

నవతెలంగాణ- నారాయణపేట

నవంబర్ 17, 18 తేదీల్లో టీ జీ పీ ఎస్సీ నిర్వహించే గ్రూప్ 3 పరీక్ష కారణంగా ఈ నెల 18న సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి జరగదని, కావున జిల్లా ప్రజలు వినతులను ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావద్దని కోరారు. మళ్లీ ప్రజావాణి నిర్ణయించే తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బోరు



నవతెలంగాణ క్రిష్ణా

మండల కేంద్రానికి నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వం ఇంతకుముందే మంజూరు చేసింది.ఈ సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ తో కలిసి బోరు బావి తోవడానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కృష్ణ మండలానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిన ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ ఆశీర్వదిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్రామప్ప , మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, నాయకులు తిమన్న ,నాగప్ప ,ఆసిఫ్ , సుదర్శన్ , రవి , అవేజ్ ఉన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు



నవతెలంగాణ- నారాయణపేట

కార్తీక పౌర్ణమి (గౌరీ పున్నమి)ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా దామర గిద్ద మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. జాతర సందర్భంగా దేవాలయాన్ని తోరణాలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. హనుమాన్ జాతరకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో చిట్టెం మాధవ రెడ్డి, పేట ఏఎంసి చేర్మేన్ శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ మారుతి, దామర్ గిద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కే.శ్రీనివాస్, కే.అశోక్, ఎస్.రాములు భక్తులు, గ్రామ ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

ఛలో శంషాబాద్.

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్

నవతెలంగాణ-కందనూలు

ఛలో శంషాబాద్.. రెండవ ఏఎన్ఎంల మహాసభలను జయప్రదం చేయండని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యాలయంలో ఇనవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 17న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎలైట్ హోటల్‌లో జరిగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల ప్రథమ మహాసభను రెండవ ఏఎన్ఎంలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ -నారాయణపేట

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 4,024 మంది అభ్యర్థులతో పాటు, 15 మంది దివ్యాంగ అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్షలు రాసేందుకు హాజరవుతున్నట్లు తెలిపారు. 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సూచించారు. ఈ పరీక్షలలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్, 45 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, 4 రూట్ ఆఫీసర్లు,13 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను నియమించినట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పగడ్బందీగా పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమతించనున్నట్లు తెలిపారు. నిర్దేశిత సమయం దాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని కలెక్టర్ తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి దిగిన పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను, ఐడెంటిఫికేషన్ ప్రూఫ్ తీసుకొని రావలసి ఉంటుందని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారాలు, ఆభరణాలు, షుస్, టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. విద్యార్థులకు చెక్ చేసి పంపడం తదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పరీక్షా సమయానికి అభ్యర్థులు హాజరైయెటట్టు ప్రత్యేకంగా అన్ని రూట్లలో బస్సులు అదనంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ శాఖ పూర్తిగా బందో బస్తును నిర్వహించాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు మూడు కిలోమీటర్ల పరిధిలో అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు.

గ్రూప్ 3 పరీక్ష కు హాజరై అభ్యర్థులకు బస్సు సౌకర్యం : డిఎం

నారాయణపేట జిల్లా వాసులు నవంబర్ 17, 18 తేదీలలో నిర్వహించే టి జి పి ఎస్సి గ్రూప్ 3 పరీక్షల నిమిత్తము నారాయణపేట పరీక్షా కేంద్రానికి హాజర య్యే అభ్యర్థులకు వారి సౌకర్యార్థం మక్తల్, మరికల్, కోస్గి నుండి నారాయణపేటకు బస్సు సౌకర్యం ఉదయం 7 గంటలకు బయ లుదేరి 8:30 గంటలకు నారాయణపేటకు చేరే విధంగా, పరీక్ష ముగిసిన తర్వాత మక్తల్, మరికల్ , కోస్గి ప్రాంతాలకు ఐదున్నర గంటలకు పేట బస్టాండ్ నుండి బయలుదేరే విధంగా బస్సులు వేయబడినట్లు డిఎం లావణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున పరీక్షు హాజరయ్యే అభ్యర్థులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోగలరని కోరారు.



అందరికీ ఉపాధి కల్పించాలి

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్
- 18న నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌కి వినతి

నవతెలంగాణ-కందనూలు

ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, డీఎఫ్‌సీఆర్ఎంల అభ్యున్నతికై ధర్మ సమాజ్ పార్టీ ఈ ప్రభుత్వం ముందు 5 డిమాండ్లు ఉంచుతుందన్నారు. అందరికీ నాణ్యమైన ఉచిత విద్య, అందరికీ నాణ్యమైన ఉచిత వైద్యం, అందరికీ ఉపాధి కల్పించాలని, అర్హులైన నిరుపేదలందరికీ ఒక ఎకరం భూమి ఇవ్వాలని, అర్హులైన నిరుపేదలందరికీ నాలుగు గదుల ఇల్లు కట్టించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌కి 18న వినతిపత్రం ఇవ్వబోతున్నామని తెలిపారు. అదేవిధంగా 19, 20 తేదీలలో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో లక్కీ వినతిపత్రలను ఇవ్వబోతున్నామన్నారు. పేద ప్రజలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, బీఎఫ్‌సీ, ఆర్ఎం ప్రజలు కట్టే పన్నులతోనే ఈ రాష్ట్ర దేశ ప్రభుత్వాలు నడుస్తున్నాయి. అయితే రాష్ట్ర పాలకుల పిల్లలు ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు కారణమైన పేద ప్రజల (బీసీ, ఎస్సీ, ఎస్టీ, డీఎఫ్‌సీ, ఆర్ఎం)పిల్లలు ఎటువంటి కనీస మౌలిక వసతులు లేని విద్యాలయాల్లో నాణ్యతలేని విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధినేతల కుటుంబాలు నాణ్యత, అన్ని వసతులు కలిగిన కార్పొరేట్ హాస్పిటల్‌లో వైద్యాన్ని చేయించుకుంటున్నారు. కానీ ప్రజలకు మాత్రం ఏ మాత్రం సిబ్బంది లేని, డయాగ్నొస్టిక్స్ సెంటర్స్ లేని, మందులు లేని హాస్పిటల్‌లో వైద్యం కొరకు వెళుతూ శవాలుగా తిరిగివస్తున్నారు. అలాగే పేద ప్రజల పిల్లలు డిగ్రీలు, పీజీలు చదివి నిరుద్యోగులుగా మిగిలిపోతూ వ్యవసాయం, ఎలక్ట్రిషన్, తాపీ మేస్త్రి, ఆటో డ్రైవర్‌గా, పెయింటింగ్ కార్మికులుగా, బండరాలను మోస్తూ, జీవితాలను కొనసాగిస్తున్నారన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఒక ఎకరం భూమిని ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ 4 గదుల ఇల్లు కట్టించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం గనక స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్, డీఎస్పీ నాయకులు బోనగల రమేష్, భాస్కర్, ఆంజనేయులు, కురుమూర్తి, శ్రీనాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.



పేదల పక్షాన సీపీఐ పోరాడుతుంది

- జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-తెలకపల్లి

పేదల పక్షాన సీపీఐ పోరాటం చేస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత రెడ్డి మాతృమూర్తి దశదినకర్మకు వారు హాజరయ్యారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేదల పక్షాన సీపీఐ పార్టీ పోరాడుతుందని వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి పరిపాలన సాగిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయకర్తగా పనిచేయాలని సర్కారియా కమిషన్ ఎన్నడో పేర్కొన్నదని, సర్కారియా కమిషన్ ఇచ్చిన సూచనలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్ నర్సింహ, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి సదానంద గౌడ్, మాజీ కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్ జీ, వార్ల వెంకటయ్య, జిల్లా సమితి సభ్యులు ఎస్.శంకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివశంకర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సీపీఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కూలీల కొరతతో పత్తి రైతుల ఇబ్బందులు..!

- పొలాల్లోనే రాలిపోతున్న తెల్ల బంగారం
- గిట్టుబాటు ధర లేక రైతుల విలవిల

నవతెలంగాణ -కల్వకుర్తి

పత్తి పంట సాగుచేసిన మొదట్లో దాదాపు రెండు నెలలపాటు వర్షాలు రాక పత్తి పంట ఆశించిన స్థాయిలో ఎదగలేదు దీంతో పత్తి దిగుబడి పూర్తిగా తగ్గింది. గత వారం పది రోజులుగా పత్తి చేలలో పత్తి తీయడానికి కూలీలు దొరకకపోవడం వల్ల పత్తి చేనులోనే రాలిపోతుంది. దీంతో రైతులకు మరింత నష్టం కలుగుతుంది. కూలీలను పెట్టి పత్తి తీయించడానికి రైతులు ముందుకు రావడం లేదు. దిగుబడి పూర్తిగా తగ్గిపోవడం వల్ల వచ్చిన పంట అమ్మిన కూలీలకు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో పత్తి పంటను చేనులోనే వదిలివేస్తున్నారు. మహిళకు రోజు కూలి నాలుగు నుంచి 500 ఉండడంతో రైతులు కూలీలను పిలవాలంటేనే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు.

-గిట్టుబాటు ధర లేక రైతుల విలవిల

ఆశించిన స్థాయిలో పంట దిగుబడి కాక ఇబ్బంది పడుతున్న పత్తి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మరింత నష్టాన్ని మిగిలించింది. గత ఏడాది క్వింటాలు పత్తి 7500 వరకు ఉండగా ఐదు నుంచి 6200 మాత్రమే ధర పలుకుతుండడంతో రైతులకు తీరని నష్టం కలిగింది. రాత్రనక పగలనక కష్టపడి పత్తి పంట పండిస్తే చివరకు రైతు చేసిన కష్టం సైతం మిగిలిన లేదని పలువురు వ్యక్తం చేస్తున్నారు. మధ్య దళారీలు నిర్వాహకం వల్ల ఈ పరిస్థితి నెలకొందని పలువురు మండిపడుతున్నారు. పత్తి పంటకు మద్దతు ధర చెల్లించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పలువురు రైతులు బాహాటంగా విమర్శించారు.



ఆశించిన స్థాయిలో దిగుబడి రాక అనేక ఇబ్బందులు పడుతున్న పత్తి రైతులను కూలీల కొరత పట్టి పీడిస్తుంది. కల్వకుర్తి డివిజన్ పరిధిలో ఈ ఏడాది రైతులు పత్తి పంట పెద్ద మొత్తంలో సాగు చేసినప్పటికీ దిగుబడి మాత్రం సగానికి సగం తగ్గిపోయింది.



-కల్వకుర్తి డివిజన్ లో పత్తి పంట సాగు వివరాలు

కల్వకుర్తి డివిజన్ పరిధిలో మొత్తం 46,712 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. కల్వకుర్తి మండలంలో 14, 089 ఎకరాలలో పత్తి పంట సాగు చేయగా వెల్దండ మండలంలో 12,278 ఎకరాలలో సాగు చేశారు, ఊరుకొండ మండలంలో 5, 362 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. చారకొండ మండలంలో 1491 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారు. ఈ ఏడాది పత్తి పంట దిగుబడి సగానికి సగం పడిపోయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు అర్జన వేశారు. ఎకరాకు 12 నుంచి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి కావాల్సి ఉండగా ఈ ఏడాది ఆరు నుంచి ఏడు క్వింటాళ్ల పత్తి పంట మాత్రమే దిగుబడి అవుతుందని తెలిపారు.